క్లుప్తంగా

నాడు -నేడు పనులను వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: నాడు- నేడు రెండో విడతలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీపీ చల్లా చలంనా యుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నాడు–నేడు పనులు జరుగుతున్న పాఠశాలల హెచ్‌ఎం లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా సచివాలయాల ఇంజినీరిం గ్ సహాయకులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పనులను సంబంధిత కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంట్యాడ ఐసీడీఎస్ పీఓ ఉమా భారతి, నాడు–నేడు ఏఈ ఎల్.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి. చిత్రంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్(గరివిడి): ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సూచించారు. గరివిడి పట్టణంలోని అవంతి సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిస్తూ నూతన అంశాలపై దృష్టిసారించాలని అన్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం అన్నిరంగాల్లో తీవ్ర పోటీ ఉందని, వీటిని తట్టుకొని నిలబడాలంటే వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్లాలని అన్నారు. పలు క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించాలని వినతి

గజపతినగరం: స్థానిక పురిటిపెంట న్యూకాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీ వాసులు మండల కేంద్రంలో ఎ మ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీ లో వర్షం, మురుగునీరు స్తంభించిపోతోందని, నేషనల్ హైవే విస్తరణ తర్వాత సమస్య మరింత తీవ్రమైందని ఎమ్మెల్యేకు స్థానికులు వివరించా రు. ఎమ్మెల్యే స్పందిస్తూ పంచాయ తీ అధికా రులు,నేషనల్ హైవే డీఈకి ఫోన్ చేసి సమస్య ను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

చీపురుపల్లి: వలంటీర్లు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, తమ పరిధిలోని కుటుంబా లకు పథకాలు అందేలా చూడాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ సూచించారు. పట్టణంలోని సచివాలయం–5 పరిధిలో నూతనంగా నియమితులైన వలంటీర్ గవిడి త్రివేణికి స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నియామక పత్రం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఇప్పిలి గోవింద, ముల్లు పైడిరాజు, ఇప్పిలి తిరుమల, మీసాల రామారావు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

చీపురుపల్లి: అమెరికాకు చెందిన సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు తాడివాక బిందు పేద విద్యార్థి బి.మణిదీప్‌కు రూ.20 వేల ఆర్థిక సహాయం చేశారని పట్టణానికి చెందిన ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ చెప్పారు. విద్యార్థి బ్యాంకు ఖాతాకు నగదు జమచేసిన పత్రాలను స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద మంగళవారం అందజేశారు. రమణ మాట్లాడుతూ తెర్లాంకు చెందిన విద్యార్థి మణిదీప్ తండ్రి ఇటీవల మరణించారని, ఆమె తల్లి రాజాం వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ చదివిస్తోందన్నారు.ఈవిషయాన్ని సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బిందు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఆమె తక్షణమే స్పందించి ఆమె రూ. 20 వేలు విద్యార్థి అకౌంట్‌కు జమ చేశారని తెలిపారు. సహృదయ ఫౌండేషన్ కార్యదర్శి మీసాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

పశువైద్యకేంద్రంలో తనిఖీలు

జామి : స్థానిక పశువైద్య కేంద్రంలో పశుసంవర్ధకశాఖ జేడీ వై.వి.రమణ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. ఆడ దూడలు పుట్టేపథకంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, బ్రూసెల్లోసిస్ వాక్సినేషన్ వివరాలను , వైఎస్సార్ యానిమల్ హెల్త్ కార్డుల పంపిణీ వివరాలను ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. పాడిరైతులకు 75శాతం రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేయాలని చెప్పారు. అనంతరం కుమరాం,భీమసింగి, జామి సచివాలయాలను సందర్శించారు. ఆయన వెంట జామి పశువైద్యాధికారి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం



లక్కవరపుకోట: చందులూరులో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస: కంటకాపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి, తదితరులు

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. ఎల్.కోట,బొండపల్లి, జామి, గంట్యాడ, వేపాడ, గజపతినగరం, గుర్ల, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, కొత్తవలస మండలాల్లోని గ్రామాల్లో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. సచివాలయాల వద్ద ప్రజాప్రతినిధులు పథకాల సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. అలాగే గ్రామాల్లో స్థానిక నాయకులు, పెద్దల సమక్షంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, స్థానిక సమస్యలపై సభల్లో చర్చించారు. అనంతరం పల్లెనిద్ర చేశారు.

– శృంగవరపుకోట/ గజపతినగరం/చీపురుపల్లి సాక్షి నెట్‌వర్క్



వేపాడ: బల్లంకిలో పథకాలబోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు



గంట్యాడ: బుడతానపల్లిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



మెంటాడ(గజపతినగరం రూరల్): పాతబగ్గాంలో పథకాలబోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక



బొండపల్లి: ఎం.కొత్తవలసలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



చీపురుపల్లి రూరల్(గరివిడి): బొండపల్లిలో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు



మెరకముడిదాం: చినబంటుపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీనాయకులు



చీపురుపల్లి రూరల్: జి.ములగాం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అనంతం



జామి: అట్టాడలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అరుణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్



గుర్ల: కోటగండ్రేడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు

క్యాన్సర్ బాధిత వలంటీర్‌కు సహాయం

కొత్తవలస: మండలంలోని చిన్నరావుపల్లి గ్రామ వలంటీర్ బూసాల సునీతాదేవి బోన్‌మ్యారో క్యాన్సర్‌తో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఆమెకు వైద్యఖర్చుల నిమిత్త విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కొత్తకొవ్వాడ గ్రామంలోని సంస్కృతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఆర్థిక సహా యం చేశారు. రూ.50 వేలు చెక్కు, రూ.4వేల నగదును బాధిత వలంటీర్ కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి సర్పంచ్ బూసాల దేముడు చేతుల మీదుగా అందజేశారు. బాధితరాలి ఇద్ద రు పిల్ల లకు తమ పాఠశాలలో ఉచితంగా చదువు చెప్పిస్తామని ఆ పాఠశాల ప్రతినిధులు రుద్రరా జు రామరాజు, వి.సాయికృష్ణంరాజు హామీ ఇచ్చారు. అధ్యాపకులు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బాధితరాలి కుటుంబసభ్యులకు చెక్కు, నగదు అందజేస్తున్న సర్పంచ్ దేముడు, తదితరులు

నేతల కృషితో రోడ్డు పునరుద్ధరణ

జామి: మండలంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులకు భారీ వాహనాల ద్వారా నిత్యం మెటీరియల్ తరలించడం వల్ల జామి- విజినిగిరి రోడ్డు పూర్తిగా పాడైంది. రోడ్డుపై పెద్దపెద్ద గోతులుతేలడంతో ద్విచక్ర వాహనాలతో కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. విజినిగిరి సర్పంచ్ కిలారి సూర్యారావు,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ తదితర నేతలు పాడైన రహదారిని గ్రీన్‌ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ పునరుద్ధరించేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ డీఈని కోరారు. ఈ సమస్యను జెడ్పీటీసీ గొర్లె సరయు జిల్లా పరిషత్ సమావేశంలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఎట్టకేలకు జామి వాక అప్పారావు కల్లం వద్ద నుంచి విజినిగిరి వంతెన వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర రోడ్డు పునరుద్ధరణ పనులను గ్రీన్‌ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ మంగళవారం ప్రారంభించారు. రోడ్డు పునరుద్ధరణ పనులను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్, సర్పంచ్ సూర్యారావు,నేతలు అల్లు సత్యాజీ పర్యవేక్షించారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ రవికుమార్, నాయకులు

వరికి దీటుగా రాగి పంట సాగుచేయాలి

కొత్తవలస: రైతులు వరికి దీటుగా రాగి(చోడి) పంటను సాగు చేయాలని కొత్తవలస ఏడీ ఎల్.విజయ సూచించా రు. రాగిపంట సాగుపై రామలింగాపురంలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఖరీఫ్ వరి సాగు అనంతరం రబీ లో చోడి పంటను సాగు చేయా లని కోరారు. రాగులు క్వింటాల్ ధర రూ.3,846 ఉందని తెలిపారు. రబీ సాగుకు చోడి విత్తనాలు 50 శాతం రాయితీపై రైతు భరోసా కేంద్రా ల్లో అందిస్తున్నామని చెప్పారు. అనంతరం ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ఏఓ మాధురీ శరణ్య అవగాహన కల్పించారు. క్వింటాల్ ధాన్యం సాధారణ రకం మద్దతు ధర రూ.2,183, ఏ-గ్రేడ్ రకం రూ.2,203గా ప్రభుత్వం ప్రకటించిందని చె ప్పారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని జీపీఎస్ అమర్చిన వాహనాల్లోనే మిల్లులకు తరలించాల్సి ఉంటుందని వివరించారు. వ్యవసాయ సహాయకులు ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తవలస: రాగి పంట సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏడీ విజయ

చోడిసాగుతో అధికప్రయోజనాలు

జామి: చోడి (రాగులు)పంట సాగువల్ల అధికప్రయోజనాలున్నాయని ఏఓ కిరణ్‌కుమార్ అన్నారు. భీమసింగి గ్రామంలో చోడి పంటసాగు, ధాన్యం కొనుగోలుపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి హమాలీ ఖర్చులుగా క్వింటాకు రూ.17.17 రైతు ఖాతాలో జమచేయనున్నట్లు చెప్పారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 7 నుంచి వాలీబాల్ పోటీలు

- విజేత జట్టుకు రూ.లక్ష బహుమతి

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి గ్రామ సమీపంలో ఉన్న శారద ఫెర్రోఎల్లాయిస్ కర్మాగారం ఆధ్వర్యంలో డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ కర్మాగారం ప్రతి నిధి జి.శంకరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు కొత్తవలస మండల పరిధి గ్రామాలకు చెందిన 18 ఏళ్లు నిండిన యువకులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారు తమ జట్టు వివరాలను కర్మాగారం గేటు వద్ద డిసెంబర్ 2వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో క్రీడాకారుల ఆధార్ కార్డు జెరాక్స్‌లు అందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తవలస ఉన్న త పాఠశాల మైదానంలో పోటీలు నిర్వహిస్తామని, క్రీడా పరికరాలంతా కర్మాగార యాజమాన్యమే సమకూర్చుతుందని తెలిపారు. విజేత జట్టుకు రూ,లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50వేలు, తృతీయ స్థానానికి రూ.12వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల నగదు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 94935 49621, 94935 48330 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మత్తుతో జీవితాలు చిత్తు



మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ త్రివినాగ్

శృంగవరపుకోట: గంజాయి,డ్రగ్స్, సారా వంటి మత్తు పదార్థాల వినియోగం, రవాణాకు యువత దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసగా మారితే జీవితాలు చిత్తవుతాయని ట్రైనీ కలెక్టర్ సహదీత్‌వెంకట్ త్రివినాగ్ అన్నారు. కొత్తూరు గ్రామంలో ఎస్.కోట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్‌ఈబీ) ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై మంగళవారం పరివర్తన సదస్సు నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ త్రివినాగ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం లేని గ్రామంగా కొత్తూరు నిలవాలని పిలుపునిచ్చారు. గంజాయి రవాణా కేసుల్లో ఇరుక్కుని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎస్‌ఈబీ ఎఎస్పీ ఎస్.వెంకటరావు, విజయనగరం డీటీ ఎస్ సీఐ రాజేశ్వరి, ఎస్ఐలు రమ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బొడ్డవర వద్ద ఉన్న చెక్‌పోస్టును ట్రైనీ కలెక్టర్, ఏఎస్పీ తదితరులు సందర్శించి, వాహన తనిఖీలు చేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

- డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు
- ఆసక్తి గల యువత సచివాలయాల్లో రిజిస్టర్ చేసుకోండి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్ 'ఆడుదాం ఆంధ్ర'ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీన సచివాలయస్థాయిలో క్రీడాపోటీలు ప్రారంభమై మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో 44 రోజుల పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు కొనసాగుతాయని చెప్పారు. పురుషులు, మహిళలకు వేర్వరుగా పోటీలు నిర్వహిస్తున్నామని, 15 ఏళ్లు దాటిన వారు అర్హులను తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమపేర్లను సచివాలయాల్లో రిజిస్టర్ చేసుకోవాల ని సూచించారు. క్రీడాకారులకు క్రీడా పరికాలు, అన్ని సదుపాయాలు కల్పిస్తామని వివరించారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన వారు మండల స్థాయికి, తర్వత నియోజకవర్గ స్థాయి పోటీలకు, అక్కడి నుంచి జిల్లాస్థాయికి అర్హత సాధిస్తారని, జిల్లా స్థాయిలో కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. జెడ్పీటీసీ గార తవుడు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షు డు ఎస్.పైడిరాజు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ సత్యారావు, పార్టీ సీనియర్ నాయకులు మండల సురేష్,బెల్లాన త్రినాథరావు, కె.సుబ్రహ్మణ్యం, కోరాడ మోహన్‌రావు, ,కె.రాము నాయుడు,ముల్లు తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కరాటేలో సిల్వర్ మెడల్

శృంగవరపుకోట: స్థానిక సర్వేపల్లి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి ఎస్.సాయిలితీష్ జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించాడని ప్రిన్సిపాల్ పి.పైడిరాజు మంగళ వారం తెలిపారు.ఈనెల 24 నుంచి 26 వరకు జరిగిన జాతీయస్థాయి 19వ దోక్టై ఇంటర్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో 25 కిలోల విభాగంలో విద్యార్థి సాయిలితీష్ ఈ మెడల్ సాధించాడు. పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.సన్యాసిరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడుగా మీసాల

చీపురుపల్లి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మండలానికి చెందిన మీసాల అప్పలనాయుడు నియమితుల య్యారు. మండలంలోని చిననడిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా ఈయన విధులు నిర్వర్తిస్తున్నారు. అప్పలనాయుడు గతంలో ఆరు సార్లు చీపురుపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా, ఆరు సార్లు జిల్లా కౌన్సిలర్‌గా, ఆరు సార్లు రాష్ట్ర కౌన్సిలర్‌గా పనిచేశారు. ఆయనకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల యూటీఎఫ్ సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

నేత్ర శస్త్రచికిత్సలకు తరలింపు

జామి: స్థానిక పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన 'జగనన్న ఆరోగ్యసురక్ష' మెడికల్ క్యాంపుల్లో 15 మందిని నేత్ర శస్త్ర చికిత్సలకు వైద్యాధికారులు ఎంపిక చేశారు. వారిని శస్త్ర చికిత్సల నిమిత్తం మంగళవారం ప్రత్యేక బస్సులో విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేష న్ కంటి ఆస్పత్రికి జామి పీహెచ్‌సీ వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తరలించారు. వైద్యాధికారి ఎన్.నాగశ్వేత, హెల్త్ ఎడ్యూ కేటర్ ఎన్.అనిల్‌ప్రేమ్‌కుమార్, ఆప్తాలమిక్ సహాయకులు అనుపమ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

శృంగవరపుకోట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు చెప్పారు. మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల ్పయాత్ర మంగళ వారం నిర్వహించారు.ఈసందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత దేశంలో పేదరికం నిర్మూలన కోసం, గ్రామాల అభివృద్ధికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబీ కల్యాణ్ అన్నయోజన, ఉజ్వల యోజన, గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి గొప్ప పథకాలు అమలు చేశారన్నారు. అనంతరం వికసిత్ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాల్‌పోస్టర్లను ఎంపీడీఓ శేషుబాబు, గ్రామకార్యదర్శి జె.అప్పారావు, కార్యక్రమం కో-ఆర్డినేటర్ లోక్‌నాథ్‌తో కలిసి ఆవిష్కరించారు.

సహస్ర దీపాలంకరణ

వేపాడ: మండల కేంద్రంలో గౌరమ్మను ప్రతిష్ఠించిన ప్రాంగణం వద్ద మంగళ వారం రాత్రి సహస్ర దీపాలంకరణ చేశారు. మహిళలు శివలింగం, ఓంకారం, స్వస్తిక్ ఆకారాల్లో దీపాలు వెలిగించడంతో పాటు గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వర్ల అనుపోత్సవం బుధ వారం రాత్రి నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, సేవకులు తెలిపారు.




శివలింగాకారంలో దీపారాధన చేసిన మహిళలు

మృతుడి కుటుంబానికి పరిహారం

దత్తిరాజేరు: వైజాగ్ జంతు ప్రదర్శనశాలలో కీపర్‌గా పని చేస్తున్న టి.భూర్జవలసకు చెందిన బానాపురపు నగేష్ ఎలు గుబంటి దాడిలో సోమవారం మృతి చెందారు. ఆయన కుటుంబానికి జంతుప్రదర్శనశాల రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం ఇస్తామని జూ క్యూరేటర్ సలారియా హామీ ఇచ్చారని ఎంపీటీసీ మంత్రి అప్పల నాయడు మంగళవారం తెలిపారు. మృతుడి నగేష్ అంత్యక్రియలు మంగళవారం రాత్రి పూర్తయ్యాయి.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



కొత్తవలస: జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్.కోట ఎమ్మెల్యే శ్రీనివాసరావు,నాయకులు



గజపతినగరం: జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనరసయ్య



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట ఆశ్రమ పాఠశాలలో జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినులు

గజపతినగరం: బడుగు,బలహీన,అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యా లయంలో జ్యోతిరావుపూలే వర్ధంతిని మంగళవారం నిర్వహించా రు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల విద్యా భివృద్ధికి, కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి న మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే అన్నారు.

మహిళా విద్యకు మార్గదర్శకుడు

కొత్తవలస: మహిళా విద్యకు మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. అర్థాన్నపాలెం వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో జ్యోతి రావు పూలే వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి నాయ కులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్.కోట జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పీఏ సీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, కొత్తవలస వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస, వేపాడ,ఎస్.కోట మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, జగ్గుబాబు, మోపాడ కుమార్, నాయకు లు వాకాడ రాంబాబు, బొంతల వెంకటరావు, భీష్మ పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం

లక్కవరపుకోట: మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని జమ్మాదేవిపేట జ్యోతిరావు పూలే ఆశ్రమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్‌పాత్రో అన్నారు. మంగళ వారం జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతీరావుపూలే ఎంతో పాటుపడ్డారని, సమాజానికి ఆయన గొప్ప స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.